విశాలాంధ్ర
ఆదివారం 12, నవంబర్ 2023

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

రాష్ట్ర ప్రజలకు "దీపావళి" శుభాకాంక్షలు
– మాజీమంత్రి శిద్దా రాఘవరావు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాజీమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. చికటిని పారద్రోలి వెలుగులు అందించే దీపావళి. కష్టనష్టాలను అధిగమించి అందరిలో ఆనందం నింపే పండుగ దీపావళి..పండగ అని, ప్రతి లోగిలిలో ఈ దీపావళి పండుగ వెలుగు కాంతులు నింపాలని, మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని, ఉజ్వల వెలుగులు వుండాలని ఆకాంక్షిస్తు అందరికి దీపావళికి పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు.

నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్న అటవీ శాఖ అధికారి

ఏ. ప్రసన్న జ్యోతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల దాడులలో మృతి చెందిన పశువులకు నష్ట పరిహార చెక్కులను, పశువుల యజమానులకు, శనివారం కొర్రప్రోలు వారి కార్యాలయం నందు అటవీక్షేత్రాధికారి ఏ ప్రసన్న జ్యోతి చేతులమీదుగా పెద్దపులి దాడిలో చనిపోయిన పశువుల యజమానుదారులైన వై.చెర్లోపల్లి, నల్లగుంట్ల మరియు పెద్దమంతనాల గూడెంలకు చెందిన 10 మందికి నష్టపరి హారం కింద .2,18,000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ప్రసన్న జ్యోతి, అటవీక్షేత్రాధికారి, షేక్ అన్వర్ బాషా, ఫారెస్ట్ సెక్షన్ అధికారి చిన్నమంతనాల, షేక్.తానేషా, ఫారెస్ట్ బీట్ అధికారి, చెర్లోపల్లి మరియు మహబూబ్ బాషా అసిస్టెంట్ బీట్ అధికారి, పశువుల యజమానులు పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు – మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : భారతీయ పండుగలన్నిటిలో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి అందరు జరుపుకొనే పండుగ దీపావళి. చీకట్లను పారద్రోలి వెలుగును తెచ్చేదానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి మరియు భారతీయ సంస్కృతికి ప్రతీకయే దీపావళి పండుగ అని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. బ్రహ్మ దేవుని వరంతో దేవతలను భాదిస్తున్న నరకాసురుని ఆశ్వీయుజ కృష్ణపక్ష చతుర్ది నాడు శ్రీకృష్ణ భగవానుడు సత్యభామ సమేతుడై వధించి సాదించిన విజయానికి గుర్తుగా ఆ మరుసటి రోజు అమావాస్యనాడు దీపావళి పండుగను ప్రజలు ఆనందంతో జరుపుకొంటార న్నారు. ప్రతి ఇంటా వెలుగులతో శ్రీలక్ష్మీదేవి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి, బాణ సంచా ప్రమాదం కనుక సాంప్రదాయ బద్దమైన వస్తువులతోనే ఈ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ ప్రకాశం జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

చెడుపై మంచి విజయమే దీపావళి
– టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, నరకాసుర సంహారం జరిగిన పుణ్య ఘడియలను స్మరించుకుంటూ జరుపుకొనే పండుగ దీపావళి అని టీడీపీ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని టీడీపీ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని జిల్లా ప్రజలకు, తెలుగుదేశం పార్టీ శ్రేణులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చీకట్లను పారద్రోలి జీవితంలో వెలుగులు నింపే దీపావళి నాడు శుభం చేకూరి, అష్టైశ్వర్యాలు, సుఖసంతో షాలు కలగాలని, సరికొత్త వెలుగులతో ప్రజలందరీ జీవితాలు ప్రకాశించాలని ఈ సందర్భంగా నూకసాని బాలాజీ ఆకాంక్షించారు.

విగ్రహ దాతలకు ఘన సన్మానం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని పాపిరెడ్డి పల్లె గ్రామం నందు శనివారం పట్టాభి రామ సీతా రామస్వామి దేవస్థానం ధర్మకర్త చీకటి వెంకటసుబ్బయ్య మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ ఆలయ విగ్రహాలకు సహకరించిన దాతలు మిట్ట పెద్ద నరసయ్య 3 లక్షలు, ఉత్సవ విగ్రహములకు ఉడుముల సుబ్బారెడ్డి తెనాలి లక్ష రూపాయలు, టైల్స్‌కు సహకరించిన దాత సాని కొమ్ము తిరుపతిరెడ్డి లక్ష రూపాయలు, మైక్ సెట్ దాతలు ఉసిమెట్ల వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్, ఈ ఆలయానికి సహకరించిన దాతలకు కమిటీ వారు వారిని శాలవాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ సానికొమ్ము తిరుపతిరెడ్డి, రఘునాథ్ కాశిరెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, పగడాల శ్రీరాములరెడ్డి, కూరాకు బాలనారాయణ యాదవ్, వినయ్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మాదిగల విశ్వరూప మహాసభలను విజయవంతం చేయాలని వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభలకు మాదిగలు తరలిరావాలని కోరారు. ఎస్సీల వర్గీకరణ చేపట్టడం కోసం మాదిగలు ఐక్యంగా పోరాటం చేసి విజయం సాధించాలని, ఎన్నో సంవత్సరాలుగా కృషి ఫలితంగానే వర్గీకరణ సాధ్యమవు తుందని అందరూ ఐక్యంగా కదిలి రావాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఈదుముడి విద్యార్థుల ప్రాజెక్టు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఒంగోలు డిఆర్ఆర్ఎం స్కూల్లో శనివారం జరిగిన జిల్లాస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలలో ఈదుమూడి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తయారుచేసిన సొగసు చూడతరమా ప్రాజెక్ట్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది. ప్రాజెక్టు తయారు చేసిన పదో తరగతి విద్యార్థినిలు నందిని, అఖిల తో పాటు గైడ్ టీచర్ కాకి స్వర్ణలతను ఆర్జెడి,డీఈవో వివిఎస్ సుబ్బారావు ప్రశంసా పత్రం,నగదు బహుమతి, మొమెంటోలను అందించి అభినందించారు. రాష్ట్రస్థాయికి ప్రాజెక్టు ఎన్నిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శంకర్రావు ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయురాలు స్వర్ణలతను అభినందించారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయితీ నందు పాపిరెడ్డిపల్లి రామాలయంలో ఆలయ ధర్మకర్త చీకటి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.దేవిరెడ్డి రఘునాథ కాశిరెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, ఆకుపాటి శ్రీనివాసులు, మురహరి శ్రీనివాసులు, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బాణాసంచా కాల్చేటప్పుడు ... తస్మాత్ జాగ్రత్త!

- బాణాసంచాలో అణువణువు విషపూరితమే
- పొగతో శ్వాసకోస సంబంధిత సమస్య
- కాల్చకపోవడమే ఉత్తమం అంటున్న వైద్యులు

విశాలాంధ్ర-పీసీపల్లి : చిన్నా... పెద్ద అనే తేడా లేకుండా ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకునే పండుగ దీపావళి. పండుగకు కాల్చే పటాకులకు జాగ్రత్తలు తప్పనిసరి. విషపూరిత బాణాసంచా కాల్చడంతో దాని నుండి వెలువడే కాలుష్యం శ్వాసకోస బాధితులకు మరింత ప్రమాదమని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇది శ్వాసకోశ బాధితులకు మరింత ప్రమాదకరమని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఆనందాన్ని పంచుకునే పండుగ వేళ ప్రమాదకరంగా మారుతున్న పటాకులు కాల్చకూడదనే ప్రచారంతో చాలామంది స్వచ్ఛందంగా నిషేధిస్తున్నారు. ఆనందాలు పంచుకునే వేళ పటాకులు ఒకింత ప్రమాదకరంగా మారుతున్నాయి. మోతాదుకు మించి బాణాసంచా కాల్చడం వల్ల వెదజల్లుతున్న కాలుష్యం కరోనా బాధితులకు మరింత ప్రమాదం అవుతుందనే వైద్యుల అభిప్రాయంతో బాణాసంచాను నిషేధించాలని వైద్యరంగ నిపుణులు అంటున్నారు. ఈ మేరకు ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ ఏడాది పటాకులు కాల్చడాన్ని తక్కువ సమయం కేటాయిస్తూ, మరికొన్నిచోట్ల నిషేధిస్తూ నిర్ణయాలు తీసుకున్నాయి. బాణసంచా కాల్చడం వల్ల కరోనా బారిన పడిన వారికి ప్రమాదకరం ఉండడంతో ఈ ఏడాది పటాకులు వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడనుంది. 80% మంది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కరోనా బారిన పడ్డవారే ఉన్నారు. దీంతో ఈ ఏడాది చాలా ఇళ్ళముందు పటాకుల మోత తగ్గిపోయే అవకాశాలున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ వంటి రాష్ట్రాలలో న్యాయస్థానాలు జోక్యంతో పటాకుల మోతతో పాటు కాలుష్యం భారీగా తగ్గింది. పటాకుల వల్ల శబ్ద కాలుష్యం కాకుండా వాయు కాలుష్యం కూడా వెదజల్లుతుంది. తద్వారా శ్వాస సంబంధిత సమస్య ఉత్పన్నం కావడం జరిగింది. ప్రధానంగా 50 సంవత్సరాలు పైబడిన వారందరిలో శ్వాసకోస సంబంధిత సమస్యలు ఉండడం తో ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పటాకులకు దూరంగా ఉండటమే మంచిదనే అభిప్రాయం వ్యక్తమౌతుంది.

బాణాసంచాలోని రసాయనాలు : బాణాసంచా కాల్చడం అంటే చిన్న పెద్ద అందరూ ఆనందంగా పండగ చేసుకుంటారు. వాటిలో ప్రమాదకర రసాయనాలు, లోహాలు ఉన్నాయి. బాణా సంచా లో బొగ్గు, పొటాసియం నైట్రేట్స్, సల్ఫర్ ఉంటు ంది. వీటితోపాటు విష పూరితమైన క్యాన్సర్ కారక సల్ఫర్, బొగ్గు సమ్మేళనం కారణంగా ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అల్యూమినియం చర్మానికి తాగితే దుద్దుర్లు, నొప్పి కల్పిస్తాయి. ఇవి శరీరంలో పేరుకుపోయే అవకాశం ఉంటుంది. స్ట్రోనియం క్లోరైడ్ విషపూరితమైన పదార్థం. లిథియం మండినప్పుడు విషపూరిత వాయువులు బయటికి వెలువడతాయి. బేరియం విషపూరితమైనది దీని పగలు శ్వాసనాళానికి ఇబ్బందిని కలిగిస్తాయి. రేడియో ధార్మికతను కలిగి ఉండే అవకాశం ఉంటుంది. కాపర్, పాలిక్లోరినేటెడ్, డయాక్సైన్, డైబెంబో, ఫ్యూరాన్స్ శరీరంలోకి చేరుకుంటాయి. వాటితో క్యాన్సర్ వంటివి వ్యాధులు రావడానికి మరింత అవకా శం ఉంటుంది. ఇక నైట్రేట్ క్లోరెట్లు కారణంగా పిల్లలకు తల్లి కడుపులో ఉన్న శిశువుల వికాసానికి ప్రమాదకరమని వైద్యులు పేర్కొంటున్నారు. ఈ విషపూరితమైన పదార్థాలు చాలాకాలం వాతావరణంలోనే కలిసి ఉంటాయి. వీటివల్ల మొక్కలు, జంతువులకు కూడా హాని కలుగుతుంది. సల్ఫర్ కారణంగా ఆమ్లవర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా వృక్ష సంపదకు హాని కలిగిస్తాయి. జిగురు పేపర్ కారణంగా కళ్ళు, ముక్కలు, గొంతునొప్పి, తలనొప్పి వస్తుంది. కాలేయం మూత్రపిండాలు కేంద్రనాడీ వ్యవస్థ దెబ్బతింటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయించే వారిపై చట్ట ప్రకారం చర్యలు
– జిల్లా ఎస్పీ మలిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని, ఈ దీపావళి చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాలను కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలో బాణసంచా విక్రయాలు లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధల నకు లోబడి బాణసంచా అమ్మాలని, బాణాసంచా లైసెన్సు దారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోని విక్రయించుకోవాలని, షాపుల వద్ద నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పని సరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని, బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలని సూచించారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా టపాసులు తయారు చేసిన, నిల్వ చేసినా, అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీస్ డయల్ 112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలియచేసినారు.

వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కనిగిరి : జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో శనివారం అమరావతి గ్రౌండ్లో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. గతంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచిత కంటి వైద్య పరీక్షలు, ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు బిపిన్, రాహుల్, దీక్ష కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలకు వచ్చిన వృద్ధులకు వారందరికీ భోజన వసతి కల్పించారు.

బటన్ నొక్కి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి
– కనిగిరి ప్రజలకు ఉగ్ర పిలుపు

విశాలాంధ్ర- కనిగిరి : ఈసారి గట్టిగా బటన్ నొక్కి రాష్ట్రంలోని అవినీతి వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కనిగిరి నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర వస్తువులు ధరలు, విద్యుత్ ఛార్జీలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కాక నానా అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేస్తూ రాక్షస పాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. శనివారం కనిగిరి మున్సిపాలిటీలోని కొత్తూరు, కనిగిరి మండలంలోని పోలవరం గ్రామంలో మన ఊరు మన ఉగ్ర .. భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి రాగానే కనిగిరి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను అభివృద్ధితో పాటు కనిగిరి నియోజక వర్గం ట్రిబుల్ ఐటీ, నడికుడి కాళహస్తి రైల్వే లైన్, నిమ్జ్ ఏర్పాటు కృషి చేస్తానని తెలిపారు.తోపాటు మహా శక్తికి మేనిఫెస్టో లోని పథకాలను మహిళ లకు వివరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకట రెడ్డి,అచ్చల రవి, తమ్మినేని సురేంద్ర, ఉండేలా శ్రీను,పొలంరెడ్డి రామకృష్ణ రెడ్డి,పుట్లూరి కృష్ణారెడ్డి, భూమిరెడ్డి శ్రీను, క్రాంతి శ్రీను, అచ్చల నాగిరెడ్డి,రవి కుమార్, బోగాలా ప్రసాద్, గుడిపాటి ఖాదర్, కోట సురేష్ బాబు, చిన్నరామిరెడ్డి, షేక్ జిలాని, రిజ్వాన్, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

తాళ్లూరును కరువు మండలంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ వినతి

విశాలాంధ్ర-తాళ్లూరు : ఒకపక్క వర్షాలు లేక మరో ప్రక్క పంటలు ఎండిపోతూ రైతులు తీవ్ర నష్టాన్ని, కష్టాలను ఎదుర్కొంటున్నారని ఇలాంటి సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్లూరి కొండారెడ్డి అన్నారు. కరువు ప్రాంతాలను పరిశీలించే క్రమంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల బృందం తాళ్లూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా తాళ్లూరు మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి మండల కేంద్రమైన తాళ్లూరులో బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ తాళ్లూరు మండలంలో ఎక్కువ శాతం పంటలు ఎండిపోయి పైర్లు ఎండిపోయిన దశకు చేరుకున్నాయని రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రజల కష్టనష్టాలను దగ్గరగా చూడకుండా తమకేమీ పట్టనట్లు ఉండడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం అని విమర్శించారు. రైతులు ఆరుగాలం కష్టించి పంటలు వేసి అత్యధిక పెట్టుబడులు పెట్టినప్పటికీ అవి చేతికందే దశకు చేరుకోవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించి, బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదుపరి తహసిల్దార్ ప్రసాదుకు తాళ్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణ పుల్లారెడ్డి, దాసరి చెన్నకేశవులు, దాసరి ప్రభుదాసు, కొప్పుల నరసింహారావు, డి శంకర్, చిన్న కోటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, సాయికృష్ణ, రాము, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

గంగసాని, యాదాల

విశాలాంధ్ర-పామూరు : వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ లక్ష్మి హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లు అన్నారు. పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్‌కి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలి కార్యక్రమంను ప్రారంభించి మమ్మీ డాడీ సెంటర్లో జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు జరిగిన పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నిటిని అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం జరిగిందన్నారు. ఇంతకు రెట్టింపు సంక్షేమ పథకాలు అవినీతి లేకుండా అమలు జరగాలంటే 2024 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాత్రికి ఒకటవ ఎంపీటీసీ యాట గోవిందమ్మ ఇంట్లో వైసీపీ నాయకులు పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సర్పంచి అల్లూరి రాగమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ రాగమ్మ, విహో ఆర్ డి శ్రీనివాసులు, గట్ల భాస్కర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), ఎంపీటీసీ అబ్దుల్, మండల సచివాలయ కన్వీనర్ షైక్ ఖాదర్ బాషా, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, యాట రాఘవేంద్ర, జొన్నలగడ్డ గోవిందయ్య, నిరుకట్టు రసూల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద రహిత దీపావళి జరుపుకోవాలి
ప్రజలకు పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ వీరభద్రాచారి పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజలందరూ దీపావళి పండుగ ను సాంప్రదాయ బద్దంగా,కాలుష్య రహిత,ప్రమాద రహిత దీపావళి గా జరుపుకోవాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి. వీర భద్రా చారి పిలుపునిచ్చారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా యువత అత్యంత శబ్దాలు,వెలుగులు నిచ్చే రసాయనములతో తయారైన క్రాకర్స్ వాడేందుకు సిద్ధమవుతున్న దశలో వారిని పెద్దలు నియంత్రించే ప్రయత్నం చేయాలన్నారు. పిల్లలను దూరంగా ఉంచుతూ మందులు కాల్చే క్రమంలో అత్యంత జాగ్రత్తలు పెద్దలు వహించాలని కోరారు.వాయు కాలుష్యము,ధ్వని కాలుష్యము వలన జరిగే అనారోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలని, ఆనందాలను పంచే ఈ పండుగ అజాగ్రత్త, నిర్లక్ష్యాల కారణంగా విషాదం ఉంచరాదని అన్నారు.ప్రజలను చైతన్య పరచ వలసిన కాలుష్య నియంత్రణ మండలి లాంటి ప్రభుత్వ వ్యవస్థలన్నీ చోద్యం చూస్తున్నాయని విమర్శించారు.గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కాలుష్య నివారణకు ఎకో..ఫ్రెండ్లీ క్రాకర్స్ తయారీ జరగాలని, అలాంటి ఉత్పత్తి దారులను ముందుగా ప్రోత్సహించి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలనిమా సంస్థ కోరుతున్నప్పటికీ ప్రభుత్వ పాలకులు,అధికారులు ఎలాంటి చొరవ చూపని కారణంగా ఢిల్లీ లాంటి నగరాలు ఎన్నో ఈ దీపావళి అనంతరం కాలుష్యపు కోరల్లో కొట్టుమిట్టాడుతున్నా యని వీర భద్రా చారి ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవాలని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సంస్థ సభ్యులు బ్రాహ్మణపల్లి లోకనాదం, పొద్దుటూర్ భాస్కర్,వి. ఉదయ కుమార్, గూరి భాస్కర్, అమన్, అజయ్ భువన పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ సావిత్రి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: మండల ఎంపీపీ గాయం సావిత్రి శనివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు మరియు కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. సావిత్రి మాట్లాడుతూ వివిధ కాంతుల సమ్మేళనమైన ఈ దీపావళి మీ ఇంట అనేక సంతోషపు వెలుగులను నింపాలని కోరుకుంటూ ఎంపీపీ గాయం సావిత్రి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

Notice Under Order 21 Rule 52 C.P.C

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జీ గారి కోర్టులో

E.P No. 48/2019 in O.S. No. 90/2013

Between:

బిజ్జం బాలీశ్వరమ్మ -- D.Hr

Vs

గునుపాటి ఈశ్వరరెడ్డి చనిపోయినందున వారసులు గునుపాటి లక్ష్మీదేవి వగైరాలు. -- J.Dr

To :

R3 : గునుపాటి మహేశ్వరరెడ్డి S/O లేటు ఈశ్వరరెడ్డి, వయస్సు 41 సంగలు, హిందూ, ఉద్యోగం, R/o బేస్తవారపేట గ్రామం& మండలం, ప్రకాశం జిల్లా.

R4 : గునుపాటి ఉమాశివకుమార్‌రెడ్డి S/Oలేటు ఈశ్వరరెడ్డి, వయస్సు 38 సంగలు, హిందూ, ఉద్యోగం, R/o బేస్తవారిపేట గ్రామం & మండలం, ప్రకాశంజిల్లా.

పై నెంబరు EP దావాలోని 1వ J. Dr అయిన లేటు గునుపాటి ఈశ్వరరెడ్డి గార్కి మెడికల్ ఆఫీసరు, ప్రైమరీ హెల్త్ సెంటరు, తర్లుపాడు గ్రామం ఆఫీసు నుండి రావలసిన ఆర్జిత సెలవుల బకాయిలు మొత్తము మరియు జీతం బకాయిల మొత్తము ల నుండి పై దావా డిక్రీ బాకీ మొత్తము వగైరాలను జప్తు చేయించుట ద్వారా వసూలు చేసుకొను నిమిత్తం పై నెంబరు EP లోని D.Hr మీ వగైరాల పైన పై నెంబరు EP ని దాఖలు చేసియున్నది. సదరు EP దావాలో మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొను నిమిత్తం సదరు EP దావాను కోర్టు వారు **30-11-2023**వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కనుక సదరు పై EP దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలున్న ఎడల మీరు **30-11-2023**వ తేదీ ఉదయం **10.30**గంలకు పై కోర్టు వారి ఎదుట హాజరయి తెలుపుకొనవలసినది, లేని ఎడల కోర్టువారు పై EP దావాను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని మీకు తెలుపడమైనది.

వాయిదా తేది : 30-11-2023

I.Nageswara Rao, Advocate
Markapur Town
S.V. Nagendra Babu, Advocate
Giddalur Town

ప్రమాదవశాత్తు బావిలో పడి దివ్యాంగుడు మృతి

విశాలాంధ్ర-కురిచేడు : ప్రమాదవశాస్తూ బావిలో పడి దివ్యాంగుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులకు వచ్చింది. వివరాల ప్రకారం కురిసేడు నుసుంబజార్‌కు చెందిన వెలుతుర్ల వెంకటేశ్వర్‌రెడ్డి అలియాస్ సత్తిరెడ్డి గత మూడు రోజుల నుండి కనిపించడం లేదు. శనివారం ఉదయం దర్శి రోడ్డు లోపల చిన్న రామాలయం దేవాలయం పక్కన ఉన్న శాదబావిలో సోమయ్య తేలాడు. విషయం గ్రామ ప్రజలకు తెలియడంతో బావి వద్దకు గుంపులుగా చేరి వెలుతుర్ల వెంకటేశ్వర్‌రెడ్డి నిర్ధారించారు. అవి వాహితుడు. విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్సై ఎం దేవకుమార్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాయిలో నుండి శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం దరిశి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పామూరు సెయింట్ మార్క్స్‌లో ముందస్తు దీపావళి

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపా ధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెయింట్ మార్క్స్ కరస్పాండెంట్ యం.జయకుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ దీపావళి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అంతే కాకుండా క్రాకర్స్‌ను కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలు పెద్దల పర్యవేక్షణలో క్రాకర్స్ కాల్చాలని సూచించారు.

బాణాసంచా దుకాణాలను సందర్శించిన ఎస్సై



విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలోని పోలీస్ స్టేషన్ రోడ్డులో గల ఎస్‌బీఎస్ఆర్ఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాన్ని కొమరోలు ఎస్సై ఏ. సుబ్బరాజు శనివారం సందర్శించారు. బాణసంచా దుకాణంలో ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్‌విబీఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు, కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాం క్షలు తెలియజేశారు. తిరుపతిరెడ్డి మాట్లా డుతూ వివిధ కాంతుల సమ్మేళనమైన మీ ఇంట అనేక సంతోషపు వెలుగులను నింపాలని కోరుకుంటూ సాని కొమ్ము తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం పట్టణంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక ముత్తుముల భాస్కర్‌రెడ్డి కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద భాష, నజీరున్‌ల కుమారుడు అఫ్జనల్ భాష పలిమా కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే పట్టణంలోని షాదీఖానాలో జమాల్ వలి, ఫాతిమాల కుమారుడు సయ్యద్ మదర్ బాషా నిఖా కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నల్లబండ బజారులో నివాసం ఉంటున్న పిడతల శ్రీరాములు, రంగ లక్ష్మమ్మ దంపతుల మనవడు, మనవరాలు కౌసల్య, కేదారేశ్వరల కేశవఖండనలో పాల్గొన్నారు. ఈయన వెంట జడ్పిటిసి బుడత మధుసూదన్ యాదవ్, కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దప్పిలి రంగారెడ్డి, గిద్దలూరు, కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు మార్తాలా రమణారెడ్డి, మహిళా నాయకురాలు బొంతా లక్ష్మీదేవి పాల్గొన్నారు.

బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వినుకొండ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నూతనంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం యువనాయకుడు కోటేశ్వరరావు అన్నారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్‌లో వినుకొండ నుంచి వెల్లటూరు వెంకటరెడ్డిపల్లి రాచకొండ పుల్లలచెరువు ఎర్రగొండపాలెం మీదుగా నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఓసీ యూత్ ప్రెసిడెంట్ గోవింద రెడ్డి పాల్గొని బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వైవి సుబ్బారెడ్డి ఆదిమూలపు సురేష్ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నుంచి శ్రీశైలం బస్సు సర్వీసు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. నూతన బస్ సర్వీస్ ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ డీఎంకు పుల్లలచెరువు మండల ప్రయాణికులు ధన్యవాదాలు తెలియజేశారు. బస్సు ఉదయం 6 గంటలకు వినుకొండలో బయలుదేరి 12 గంటలకు శ్రీశైలం చేరుకుంటుందని 12.45 నిమిషాల నుంచి తిరిగి రాత్రి 7 గంటల 30 నిమిషాలకు వినుకొండ చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో అన్న సుబ్బారావు పులిపాటి రామారావురెడ్డి నగేష్ చింత ఆదిరెడ్డి గ్రంధి శిల హనుమంతరావు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

దారపనేనిని పరామర్శించిన కావిటి, గుత్తి

విశాలంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌ను శనివారం పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, పట్టణ బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజాలు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానానికి దారపనేని చేసిన సేవలు అజరామరమన్నారు. ప్రతి సంవత్సరము నవంబర్ 16 నుండి జనవరి 16 వరకు మాలలు ధరించిన స్వాములకు ఉచిత అన్నదానం చేసే కార్యక్రమానికి దాతలను ప్రేరేపించి 27 లక్షలు రూపాయలు విరాళంగా సేకరించేందుకు సహాయ సహకారాలు అందించారని దారపనేనిని కొనియాడారు. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ విడనాడి, ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని డాక్టర్ల సలహా మేరకు ఆహార నియమాలు పాటించాలని కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా కోరారు.

బాణా సంచా విక్రయదారులు అనుమతులు తీసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయదారులు ఏర్పాటు చేసుకునే దుకాణాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ముండ్లమూరు ఎస్సై యు వి కృష్ణయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాణాసంచా దారులు దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు అధికారులు నిర్దేశించిన ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల వద్ద తగిన రక్షణ చర్యలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

టపాసుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలో ఎస్ఐ పులి రాజేష్ దీపావళి టపాసుల దుకాణాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ పులి రాజేష్ మాట్లాడుతూ పట్టణంలో ఎవరూ లైసెన్స్ లేకుండా దీపావళి టపాసులు అమ్మడం, నిల్వ చేయడం, తయారు చేయడం, చేయరాదని హెచ్చరించారు. దీపావళి సందర్భంగా టపాసులు విక్రయించాలనుకునే వాళ్ళు తాత్కాలిక అనుమతులు పొంది. ప్రభుత్వం నిర్దేశించిన స్థలాల్లోనే విక్రయించాలని అలానే అనుమతి పొందిన వాళ్ళు తమ దుకాణాల వద్ద నీరు, ఇసుక మరియు అగ్నిమాపక సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

ప్రతి ఇంటా ఆనంద కాంతులు నిండాలి.. మాజీ ఎమ్మెల్యే కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : చీకటి పై వెలుగు, చెడు పై మంచి, అజ్ఞానం పై జ్ఞానం, దుష్ట శక్తులపై దైవ శక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా చేసుకొనే పండుగ దీపావళి పండుగ అని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. ప్రజలందరికీ సంపదలు, విజయాలు కలగాలని ప్రతి ఇంటా ఆనంద కాంతులు నిండాలని జీవితాలు శోభాయానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు.

దీపావళి శుభాకాంక్షలు: దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ శనివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు మరియు కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ వివిధ కాంతుల సమ్మేళనమైన ఈ దీపావళి మీ ఇంట అనేక సంతోషపు వెలుగులను నింపాలని కోరుకుంటూ జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏం అభివృద్ధి చేశారని.. ఏపీ నీడ్స్ జగన్!

- గత ప్రభుత్వంలో చేసిన పనులు ప్రారంభించలేని దుస్థితి
- సహజ వనరులను కొల్లగొట్టి...
- ప్రతిపక్ష పార్టీలపై అక్రమ కేసులు
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రానికి ఏం సాధించారని, ఏమి అభివృద్ధి చేశారని....వై ఏపీ నీడ్స్ జగన్ ప్రజలను మోసం చేసేందుకు కొత్త కార్యక్రమాన్ని చేయడం సిగ్గుచేటని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్ను మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఏ ఒక్కరు అడగటం లేదన్నారు. ఊరూరా బెల్టు షాపులు పెట్టి నాసిరకం మద్య తో ప్రజల ప్రాణాలు పోగొట్టారని ఆరోపించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను సైతం ప్రారంభించు కోలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.నాడు చేసిన అభివృద్ధి పనులకు వైసీపీ రంగులు వేశారన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తు నిర్వీర్యం చేశారన్నారు. ఇసుక, మట్టి, గాలి, నీరును వదల్లేదన్నారు. ప్రతిపక్ష నేతలపై అక్రమకేసులు పెట్టారని.. ఇవన్నీ చేసినందుకా ఏపీ నీడ్స్ జగన్ అంటూ ప్రజలు నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలి పారు. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించలేని ఈ ప్రభుత్వానికి ప్రజల దగ్గరికి వెళ్లే అర్హత లేద న్నారు. ప్రజల్లోకి వెళ్లే వైసీపీ నేతలు ఈఐదేళ్లలో ఏం అభివృద్ధి చేశారో వాస్తవంగా లెక్కలు చెప్పాలన్నారు.

ఆయన మాటల్లో ఇలా :-

ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో 52 నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై మోపిన అదనపు భారం రూ.8,25, 549. విద్యుత్ ఛార్జీల భారం రూ.57 వేల కోట్లు మోపారు-అయినా కరెంటు కోతలు. బినామీలకు రూ. 2.2 లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చాడు స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పరికరాల కొనుగోళ్లలో రూ.15 వేల కోట్ల కమిషన్ తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసింది. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేశారు- అందులో 30 వేల మంది ప్రాణాలు పోవడం వల్ల వారి భార్యల మాంగల్యాలు మంటకలిశాయి. మద్యం కమిషన్ ఒక లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసింది. డ్రగ్స్, గంజాయితో యువత నిర్వీర్యమవుతున్నది. ఈ ఆరోగ్య విపత్తును కప్పెట్టుకునేందుకు ఆరోగ్య సురక్ష అని జగన్నాటకాలాడుతున్నారు. ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీశాడు. 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు. నవరత్నాల పేరుతో నవమోసాలు చేస్తున్నాడు. అమ్మ ఒడికి రూ. 13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70 వేలు కొట్టేస్తున్నాడు. డ్రైవర్కు రూ. 10 వేలు ఇచ్చి పెట్రోల్, ట్యాక్సు, పోలీసు జరిమానాలతో లక్ష కొట్టేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్ళించారు. అన్న క్యాంటీన్, పసుపు-కుంకుమ, నిరుద్యోగ భృతి, పండుగ కానుకలు లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. 14 లక్షల ఎకరాల అసైన్మెంట్ భూములు కాజేస్తున్నాడు. విశాఖలోనే రూ.40 వేల కోట్ల భూములు కబ్జా. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10% రిజర్వేషన్ కోతకోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశాడు. 5% కాపు రిజర్వే షన్లు రద్దు చేశాడు. విదేశీ విద్యను నీరుగార్చారు. రంజాన్ తోఫా రద్దు చేశారు. జీవో నెం. 3ని రక్షించ కుండా ఎస్టీలకు ద్రోహం చేశాడు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు ప్రత్యేకహోదాపై మడమ తిప్పాడు. ధాన్యం సేకరణ తగ్గించారు - పంటలకు మద్దతు ధర ఇవ్వనందున రైతులు రూ.51,700 కోట్లు నష్టపోయారు. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీజలాల్లో రాష్ట్ర హక్కులు ధారాదత్తం చేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర రైతులకు ద్రోహం చేశాడు. 2016తో పోల్చి చూస్తే 34 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది సాగు తగ్గిపోయింది. పీఆర్ సీ 43% నుండి 23% కోత సీపీయస్ పై మడమ తిప్పాడు - చంద్రన్న - బీమా రద్దు చేసి కోటి 30 లక్షల మంది అసంఘటిత కార్మికుల పొట్ట కొట్టాడు. ఉ ద్యోగ కార్మికులకు రూ.31 వేల కోట్లు బకాయిలు. రాష్ట్రానికి రెండు కళ్ళయిన అమరావతి, పోలవరాన్ని పొడిచేశాడు. భూకబ్జాల కోసం విశాఖపై వాలుతున్నాడు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు దారి ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం దోపిడీ చేసి జగన్ రెడ్డి కుటుంబం రూ.3.5 లక్షల కోట్లు కొల్లగొట్టింది. వివేకానందరెడ్డిని క్రూరాతి క్రూరంగా గొడ్డలితో నరికి చంపిన నరహంతకుల్ని తాడేపల్లి ప్యాలెస్ కాపాడుతున్నది. నరహంతకులను కాపాడక పోతే తాడేపల్లి ప్యాలెస్ కుట్రలు బయట పడతాయని భయం. ప్రశ్నించిన పౌరులు, మీడియా, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు, జైలు నిర్బంధాలు, హత్యలు నిత్యకృత్యమయ్యాయి. రాజ్యాంగ హక్కులు కాలరాస్తూ టెర్రిస్టు పాలన చేస్తున్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తున్నారు. తన దోపిడీని ఎదుటి వారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ రెడ్డి నైజం.

దళిత్ డోంట్ నీడ్స్ జగన్

సామాజిక అన్యాయ బస్సు యాత్రను వ్యతిరేకించండి
దళిత నేత నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-టంగుటూరు : వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని జగన్ జీతగాళ్లు ఐన వాలంటీర్లు గృహ సారథులు సచివాలయ సిబ్బంది మాత్రమే బలవంతంగా పోలీస్ కాపలా మధ్య జరుపుతున్నారని జనం ఎవరు స్వచ్ఛందంగా జరపటం లేదని అందుకే దళిత్ డోంట్ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని త్వరలోనే ఒంగోలులో నిర్వహిస్తున్నామని నీలం నాగేంద్రరావు తెలిపారు. శనివారం టంగుటూరు విచ్చేసిన దళిత నేత నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ నేతి బీర లో నెయ్యి లేనట్లే జగన్ సామాజిక సాధికార యాత్రలో కూడా సామాజిక సాధికారత కుందేటి కొమ్మే అన్నారు. వైఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం పై నియోజకవర్గాల వారీగా జగన్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బిసి లతో సమీక్షా సమావేశం నిర్వహించాలన్నారు. అందరికీ ఇంగ్లీష్ మీడియం అంటూ దళిత విద్యార్థులకు అమలులో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ఒకటి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ఉచిత విద్యను రద్దు చేసిన ఆర్ఎస్ఎస్ ఎజెండా అమలు చేసిన ద్రోణుడు జగనన్నారు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత నిరుద్యోగులను దగా చేయటం జగన్ సామాజిక న్యాయా నికి చిహ్నం అన్నారు. జగన్ సామాజిక అన్యాయ యాత్రకు నిరసనగా భవిష్యత్తు కార్యాచరణ కొరకు ఈ నెల 19న ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర స్థాయి దళిత సంఘాల సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి ప్రతిపక్ష రాజకీయ పార్టీలే కాకుండా వైఎస్ఆర్ పార్టీలోని ఎమ్మెల్యేలు ఎస్సీ ఎస్టీ నాయకులు కూడా హాజరు కావాలని దళితనేత నీలం నాగేంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయుకులు పాలేటి కోటేశ్వరరావు, దారా అంజయ్య, తానికొండ ఆనంద్, వడ్డీముక్కల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన చైర్మన్

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయతీలోని 3వ వార్డులలో పర్యటించిన నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య. ఈ సందర్భంగా 1వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. 3వ వార్డులో స్థానికులు త్రాగునీటికి ఇబ్బం దులు పడుతున్నామని పైప్ లైన్ ఏర్పాటు చేయమని కోరగా త్వర లోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, కౌన్సిలర్ దినకర్, వర్క్ ఇన్స్పెక్టర్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

మూలమలుపు వద్ద పిచ్చి మొక్కలు తొలగింపు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని పామూరు పల్లి గ్రామ సమీపంలోని మధవ వాగు బ్రిడ్జి మూల మలుపు వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను కొమరోలు ఎస్ఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో శనివారం తొలగించారు. నో ఆక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని గుర్తించి మూలమలుపు వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మూలమలుపు వద్ద పిచ్చి మొక్కలు తొలగించడం పై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు అళ్ల భాస్కర్ తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని గెలుపొందిన విజేతలకు ఈనెల 20వ తేదీ ముగింపు సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందని శనివారం ఆయన తెలిపారు.

ఆరు మండలాలు కరువు ప్రాంతంగా ప్రకటించాలి

జిల్లా ఓబీసీ అధ్యక్షులు డీకే మస్తాన్

విశాలాంధ్ర-పెద్దారవీడు : ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్దారవీడు ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు త్రిపురాంతకం, దోర్నాల మండలాలను ప్రభుత్వం వెంటనే కరవు మండలాలుగా ప్రకటించాలని ప్రకాశం జిల్లా ఓబీసీ డికే మస్తాన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం హనుమాన్ జంక్షన్ కుంటలో ఆయన నాయకు లతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కన్వీనర్ కొట్టూరు కొండయ్య అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కరవు తాండవిస్తున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి చీమకుట్టినట్లు లేకపోవడం దారుణమన్నారు. ముఖ్యంగా పశ్చిమ ప్రకాశంలోని ఎర్రగొండపాలెం నియోజక వర్గంలో తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సమన్వాయ కమిటీ సభ్యులు షేక్ జావీద్ అన్వర్, జిల్లా సోషల్ మీడియా శౌంరి శ్రీనివాసరెడ్డి, జిల్లా హ్యూమన్ రైట్ సెల్ వలపర్ల మోసెబాబు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు వెంటనే ఇల్లు అప్పగించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : గత ప్రభుత్వంపై కక్ష గట్టి పూర్తయిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకపోవడం దారుణమని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. వెంటనే వాటిని లబ్దిదారులకు అందించాలని బ్యాంకు రుణాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలు కొత్తపట్నం రోడ్డులో చింతల గ్రామం వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్లను శనివారం పరిశీలించారు. కట్టిన ఇళ్లన్నీ పాడుబడి ఇనుప ఊచలన్నీ తుప్పు పట్టి పోవడం ఇల్లు కట్టి ఏండ్లు గడిచి పోవడంతో పెచ్చులు ఊడిపోయి ఇల్లు పాడైపోతున్నాయన్నారు. టిడ్కో ఇల్లు మూడు క్యాటగిరిలో ఉన్నాయని వీటిలో 500 చెల్లించినవి 50వేలు చెల్లించినవి లక్ష చెల్లించినవి ఉన్నాయని తెలిపారు. వెంటనే అర్హులైన లబ్దిదారులకు టిడ్కో ఇళ్లను కేటాయించి గృహప్రవేశం చేయించాలని డిమాండ్ చేశారు.

తెలిపారు. ప్రకాశం జిల్లా కరువు జిల్లాగా ప్రకటించి అన్ని మండలాల్లో ఉన్న పరిస్థితులను పరిశీలించి కరువు మండలాల కింద కరువు సాయం అందించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు ఒంగోలు నగరంలో పారిశుద్ధి మెరుగుదల మంచినీటి సమస్య శివారు ప్రాంతాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించి తక్షణం అభివృద్ధి చేయాలనీ తెలిపారు . ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజానీకం పాల్గొన్నారు.

అసమానతలు లేని అభివృద్ధి కోసం జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి



విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని 9వ డివిజన్ పులి వెంకటరెడ్డి కాలనీ నందు ఈనెల 15వ తేదీ విజయవాడలో జరిగే సిపిఎం ప్రజారక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి అని కరపత్ర ఆవిష్కరణ, కరపత్ర ప్రచారం చేయడం జరిగిందని సిపిఎం ఒంగోలు నగర కమిటీ సభ్యులు ఏ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాస రావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన విజయవాడలో బస్సు యాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరుగుతుందని బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలియజేశారు. రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి జరగాలని, అన్ని ప్రాంతాలని సమదృష్టితో చూస్తూ అభివృద్ధి చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని జరుగుతున్న బహిరంగ సభకు ప్రజలు అసంఖ్యాకంగా పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి ప్రజా సమస్యలు తెలుసుకుని పేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా పరిశీలించి బస్సు యాత్ర ద్వారా ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోవడం జరిగిందని

వృద్ధులు-మానసిక వికలాంగుల సమక్షంలో చిన్నారి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణానికి చెందిన రాజేష్, లావణ్య దంపతుల కుమార్తె వేదశ్రీ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక సంజీవిని వృద్ధాశ్రమం, మానసిక వికలాంగుల పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిన్నారి పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి వారి మధ్య పుట్టినరోజు జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు,మానసిక వికలాంగులకు భోజనం ఏర్పాటు చేయడంతో పాటు బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. తమ కుమార్తె వేదశ్రీ పుట్టిన రోజు మానసిక వికలాంగులు వృద్ధుల మధ్య జరుపుకోవడం తమకెంతో ఆనందంగా ఉందని లావణ్య,రాజేష్ దంపతులు సంతోషం వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎల్బీ బ్రాడ్కాస్టింగ్ చైర్మన్ శ్రీకాంత్ బాబు,ఆకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ స్థాయి చెస్ పోటీలను శనివారం లియో ఫిట్నెస్ స్టూడియో ఆధ్వర్యంలో వైయస్సార్ రోడ్డు లోని యోగ మందిరంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఆరు నుంచి 15 సంవత్సరాలు లోపు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని క్రీడల్లో ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా కనిగిరి విద్యాశాఖ అధికారి సంజీవని, ఆర్ ఐ మోహన్ కృష్ణ మాటాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల మేధ స్సును పెంచే చెస్ ఆటల పోటీలను నిర్వహించడం అభినంద నీయమన్నారు. చెస్ పోటీల్లో ప్రతిభ చూపి విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ నివాళులు అర్పించిన జిల్లా పోలీసులు

విశాలాంధ్ర-ఒంగోలు : భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 135వ జయంతి సందర్భంగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు మరియు పోలీస్ అధికారులు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి అసలు పేరు "మొహియుద్దీన్ అహ్మద్", 'అబుల్ కలాం' అనేది అతని బిరుదు, 'ఆజాద్' అనేది కలం పేరు. అతను ప్రఖ్యాత పండితుడు, కవి. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావీణ్యు డన్నారు. తొలి విద్యా శాఖామంత్రిగా మౌలానా అబుల్ కలాం అజాద్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, అటువంటి మహనీయునుడును స్మరించుకోవడం భారత పౌరులుగా మనందరి కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డీఎస్పీ డీఎస్పీ బి.మరియాదాసు, ఏఆర్ డిఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్‌బి సీఐ ధర్మేంద్ర బాబు, ఆర్ఐ హరిబాబు, ఎస్సైలు, ఆర్ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గం ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండగలలో ప్రధానంగా దీపావళి పండుగకు ప్రాధాన్యత ఉందని చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన సందర్భంగా టపాసులు, బాణసంచా కాలుస్తారు. అమావాస్య, ఆదివారం నరక చతుర్దశి, దీపావళి పండగ చేసుకోవడం శుభ పరిణామన్నారు. దీపావళి రోజున టపాసులు, బాణసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దలు శ్రద్ధతో గమనించాలని దారపనేని కోరారు.

ఉన్నత స్థానానికి ఎదగడానికి విద్యే కీలకం

జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు

విశాలాంధ్ర-ఒంగోలు : పేదరికాన్ని అధిగమించడానికి, సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి విద్యే కీలకమని జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు చెప్పారు. ఈ దిశగా స్వతంత్ర భారతావనిలో విద్యారంగ వృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. అబుల్ కలాం 136వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా మైనారిటీ సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అబుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాట యోధునిగా, స్వతంత్ర భారత దేశానికి తొలి విద్యా శాఖా మంత్రిగా అబుల్ కలాం విశేష సేవలు అందించారని కొనియాడారు. నేడు దేశవ్యాప్తంగా జ్ఞానాన్ని పంచుతున్న జాతీయ విద్యాసంస్థల ఏర్పాటుకు ఆయన దూరదృష్టి కారణమని చెప్పారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుం టున్నామని అన్నారు. అబుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రం లో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. అబుల్ కలాం జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాస రచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టైలర్స్ కోపరేటివ్ ఫెడరేషన్ ఛైర్ పర్సన్ సుఖాన్ని, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్లు షేక్ నీలోఫర్, షేక్ మహబూబ్ భాషా, రాష్ట్ర ఎస్.పి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట రవిబాబు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సురేష్ ఖన్నా, జిల్లా మైనారిటీ కార్పొరేషన్ ఈ.డి. ధనలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఆదాం షరీఫ్, పలువురు మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు. దీనికి ముందుగా పాత కూరగాయల మార్కెట్ సెంటర్‌లోని అబుల్ కలాం విగ్రహానికి ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర ఉన్నతాధికారులు, ముస్లిం మత పెద్దలు పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.

త్రిపురాంతకం ఎసైగా సుదర్శన్ బాధ్యతల

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం నూతన ఎసైగా బి సుదర్శన్ బాధ్యతలు చేపట్టారు. గతంలో విధులు నిర్వహిస్తున్న ఎసై సుమన్ వి అర్‌కు బదిలీ అయ్యారు.అయన స్థానంలో యస్పి కార్యాలయంలో స్పందనలో విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ త్రిపురాంతకం బదిలీ కావ డంతో శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.

బాలల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-తాళ్లూరు : నవంబర్ 14 వ తేదీ బాలల దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో దర్శి లోని పొదిలి రోడ్లో గల గీతాంజలి డిగ్రీ కళాశాల నందు ఉదయం 10 గంటలకు వ్యాసరచన పోటీలు నిర్వహి ంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాస్థాయిలో జరిపే ఈ వ్యాసరచన పోటీలలో పదవ తరగతి లోపు విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు నచ్చిన అంశంపై వ్యాసరచన చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. నవంబర్ 19వ తేదీ డిగ్రీ కళాశాల ఆవరణలోనే వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికేట్ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వివరాల కొరకు ప్రతాప్-9381446889, సుదర్శన్‌రెడ్డి 63037 32640 సెల్ నెంబర్లకు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రకాశం జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వెంకటకృష్ణారెడ్డి తాళ్లూరు మండల ప్రజలకు, దర్శి నియోజకవర్గ ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు పావళి శుభాకాంక్షలు తెలిపారు.

బకింహాం కెనాల్ బ్రిడ్జిని పరిశీలించిన బిజెపి నేతలు



విశాలాంధ్ర-ఒంగోలు : బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఒంగోలు నుండి క్రొత్త పట్నం వెళ్ళే మార్గంలో బకింగ్ హాం కెనాల్ మీద నిర్మిస్తున్న బ్రిడ్జి ఇటీవల కురిసిన సాధారణ వర్షానికి కోసుక పోయి దెబ్బ తిన్న బ్రిడ్జిని బిజెపి నాయకులు,కార్యకర్తలు పరిశీలించారు. ఈ సందర్భముగా అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయదవ్ మాట్లాడుతూ నిత్యం ఒంగోలు నుండి క్రొత్త పట్నం కు వేలాది మంది ప్రజలు ప్రయాణించే అతిముఖ్యమైన కేంద్రము ఒంగోలు నగరాన్ని స్మార్ట్ సిటీ గా ప్రకటించించి కేటాయించిన రూ.123కోట్ల నుండి 18కోట్లు ఈ బ్రిడ్జి నిర్మాణంకొరకు 7సంవత్సరాల క్రితం కేటాయించిన కేంద్రం పథకమన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణములో గత టీడీపీ ప్రభుత్వము, ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వము లు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శిస్తూ. బ్రిడ్జి నిర్మాణమే నాణ్యతా లోపం, లోపభూయిష్టంగా ఉన్నదన్నారు. కార్యక్రమంలో కొత్త పట్నం మండల అధ్యక్షులు నాదారు సుబ్రహ్మణ్యం, రాం బాబు. కాటా రాధా కృష్ణ మూర్తి, మధు యాదవ్, తిరుమల, కోటూరు సుధాకర్ యాదవ్, పెట్లూరి ప్రసాదరావు, మిరియం శ్రీనివాసరావు యాదవ, సీగ్గం శ్రీనివాసరావు, నాదారూ తులసి. రాముడు, పద్మజ పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం బాగుపడుతుంది

మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఆ గ్రామ యూనిటీ ఇన్చార్జి కుంటా నాగేశ్వరరావు అధ్యక్షతన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగినేని శేషగిరిరావు, ఐటిడిపి మండలపు అజయ్, వరగాని పౌలు, మాజీ సర్పంచి నిడమానూరి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నిడమానూరి నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్ నిడమానూరు వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.